# పత్రికా ప్రకటన

## పార్కుల నిర్వహణ మెరుగు పడాలి

వీఎంఆర్డీఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు,

వీఎంఆర్డీఏ, సెప్టెంబర్ 17: వీఎంఆర్డీఏ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న పార్కుల నిర్వహణ ప్రజాకర్షణగా వుండేలా చూడాలని వీఎంఆర్డీఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు అధికారులకు సూచించారు. మంగళవారం వీఎంఆర్డీఏ కార్యాలయంలో ఇంజినీరింగ్ విభాగపు అధికారులతో సమీక్షించారు . పార్కులో వున్న టాయలట్లను పరిశుభ్రంగా వుండేలా చూడాలన్నారు. దీనికోసం ప్రతి ఒక్కరు భాధ్యత తీసుకోవాలని అన్నారు. చేపట్టిన ప్రాజెక్టులన్నీ సకాలంలో పూర్తయ్యేలా చూడాలని , ప్రస్తుతం పురోగతి లో ఉన్న ప్రొజెక్టలన్నిటిని తనిఖీచేస్తానని అన్నారు. డిపోజిటెడ్ పనులు చేస్తున్నప్పుడు సంబందిత శాఖలకు చెందిన అధికారులను కూడా కమిటిలోనికి తీసుకోవటం ద్వారా పనులు పారదర్శకంగా ఉంటాయని అన్నారు. అటవీ విభాగం ద్వారా చేపట్టిన పనులకు గాను పెండింగ్ చెల్లింపులను త్వరగా చెయ్యాలని సూచించారు. ఇంజినీరింగ్ అధికారులు ,ప్లానింగ్,అలాట్మెంట్ విభాగాల సమన్వయంతో పనులు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ ఇ రామోహన్ రావు , సి.ఏ.ఓ. హరిప్రసాద్ , ఇ ఇ లు, డి ఇ లు ఇతర సిబ్బంధి హాజరైనారు.

జారీ: పిఆర్ ఓ, వి ఎం ఆర్ డి ఏ